## ఇక కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

### అమెరికాకు ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక

టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుందని హెచ్చరించారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఆనీనిజీటె ఃుసబీపూ) తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై తమ దళాలు దాదాపు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయన్నారు. దీంతో అది కొన్ని రోజులు కార్యకలాపాలను నిర్వహించలేకపోయిందన్నారు. అమెరికా దిగ్బంధనం ఉన్నప్పటికీ.. నౌకలు కొన్ని తమ ఓడరేవుల నుంచి వెళ్తున్నాయన్నారు. మరికొన్ని వాటి గమ్యస్థానాలకు కూడా చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈసందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ ప్రజల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. శత్రువులు పశ్చాత్తాపం చెందేవరకు వారిని దెబ్బ కొడతామన్నారు.

## నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు

### రూపాయి విలువ 95.07కు చేరిక

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొసాగుతుండటంతో చమురు ధరలు భగ్గమంటున్నాయి. దాంతో మన సూచీలపై బేర్ పట్టు బిగించింది. దాంతో ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్ల వరకు నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 868 పాయింట్లు పతనమై, 76,623 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 278 పాయింట్లు క్షీణించి, 23,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ÷నాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎటర్నల్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ఉదయం సెషన్‌లో తొలిసారి ఏకంగా 95.07 వద్ద ప్రారంభమై.. సరికొత్త జీవనకాల కనిష్ఠాన్ని తాకింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, డాలర్ బలపడడం వంటి కారణాలతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వెళ్లిన బంగారం ధరలు ప్రస్తుతం తగ్గుతుండడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,430గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,37,890గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,580గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,040గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదల నమోదు చేశాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,54,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.రూ.2,64,900గా, బెంగళూరులో రూ.రూ.2,54,900 ఉంది.

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

### తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి

### తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ / అక్షరకలం ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## జనగామ మున్సిపల్ కౌన్సిల్‌లో ఉద్రిక్తత

జనగామ,

జనగామలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలుకు వేదికపై కుర్చీ ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ ప్రకారం స్థానం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది బీఆర్ఎస్ నేతలు స్వయంగా కుర్చీ తీసుకువచ్చి వైస్ చైర్మన్‌ను కూర్చోబెట్టడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. వివాదం మరింత పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఆదేశాల మేరకు వేదికపై కూర్చున్న వైస్ చైర్మన్‌ను పోలీసులు కిందకు దించారు. ఈ చర్యతో బీఆర్ఎస్ నాయకులు మరింత అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కడమంచి బాలమణి ఈ వివాదంపై స్పందించారు. ఈ వేదికపై కూర్చోవడానికి ప్రత్యేక హక్కు లేదా నిబంధన లేమీ లేవని, కమిషనర్ మార్గదర్శకాల ప్రకారమే సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ ఘటనలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఈ వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు వేదిక ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వైస్ చైర్మన్‌కు కనీస గౌరవం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# నేనసలే మంచి వాడిని కాను

### ఇరాను అణు ఒప్పిందానికి రావాల్సిందే

### అప్పటి వరకు శాంతి

### ఒప్పందం కుదరదు

### మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది (జా ఎసజీని బి।నిబతినీనిబ). అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం



కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఏఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై- (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధించాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బంధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

### ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం

### టిఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

### ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం

### వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి

### కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్లు సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు




ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

### కేంద్రం అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు మావెంటే

### వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం చేశారు. 'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని రంగంలోకి దించినా.. విజయం మాత్రం టీఎంసీదే అని తేల్చి చెప్పారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలపైనా మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. ఎగ్జిట్ పోల్ గణాంకాలను బీజేపీ కార్యాలయం నుంచే విడుదల చేశారంటూ ఆరోపణలు గుప్పించారు. తమ పార్టీ కార్యకర్తలు, నేతల్లో భయాందోళనలు సృష్టించేందుకు బీజేపీ సంఖ్యలను తారుమారు చేసిందని మండిపడ్డారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో తన మద్దతుదారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. రెండో దశ ఎన్నిక వేళ తన నియోజకవర్గం భవానీపూర్‌లో రాత్రంతా దాడులు జరిగాయని మమతా ఆరోపించారు. ఓట్ల లెక్కింపు నాడు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా ఉండి లెక్కింపును నిశితంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం టీఎంసీదే అని మరోసారి స్పష్టం చేశారు మమతా బెనర్జీ. కాగా, బుధవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిశాయి. దీంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి. అందులో మెజారిటీ పోల్స్.. బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నాయి. దీనిపై మమతా బెనర్జీ స్పందిస్తూ వీడియో సందేశం రిలీజ్ చేశారు.

## గుజరాత్ పోలీసుల అదుపులో మురుగన్ గ్యాంగ్

### గ్యాంగ్ సమాచారంతో మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలు

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను గుజరాత్ పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు ఫెర్టిలిటీ సెంటర్లకు మురుగన్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ ఇచ్చిన సమాచారం మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో గత ఏడాది వరకు ఇటుకల బట్టీలో పని చేసిన మురుగన్, కేవలం ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కింగ్‌పిన్‌గా ఎదిగాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. గత ఏడాది చైతన్యపురి కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. గత ఏడాది మూడు నెలల పాటు జైల్లో ఉన్న అతడు జూలైలో విడుదలయ్యాడు. ఆపై దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. అతడి భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్టు గుజరాత్ పోలీసులు గుర్తించారు. ఈ మురుగన్ గ్యాంగ్ ఒక్క ఏడాదిలోనే 25 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం మురుగన్ గ్యాంగ్ సభ్యులు గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్నారు. వారి విచారణలో మురుగన్ గ్యాంగ్‌కు మూడు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఫెర్టిలిటీ సెంటర్ల ప్రమేయానికి సంబంధించి పూర్తి స్థాయిలో గుజరాత్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని ప్రముఖ నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేశారని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నోవా సంస్థ నిర్వాహకులు క్లారిటీ ఇచ్చారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌కు.. తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫర్టిలిటీ సెంటర్లపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేయలేదని వెల్లడించారు. చట్టానికి అనుగుణంగా తాము క్లినిక్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, క్లినికల్, ఎథికల్, లీగల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సోషల్ మీడియాలో తమ ఫర్టిలిటీ సెంటర్లపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవమని, ఎలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు తమ సెంటర్లపై జరగలేదని వివరణ ఇచ్చారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

### జిల్లాకో అరకు కాఫీ స్టాల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు

విజయవాడ,

రాష్ట్రంలో మహిళా సాధికారతకు 'పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ' (మెప్మా), నేటివ్ అరకు కాఫీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఎంవోయూ ద్వారా.. రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో రెండేళ్లలో రెండు అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. మహిళలకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించడం ఒప్పంద ప్రధాన లక్ష్యం. రూ.5.90 లక్షలతో ఓ దుకాణం, రూ.పది లక్షలతో మొబైల్ కాఫీ షాప్ వంటి రెండు మోడల్స్‌ను ఎంపిక చేశారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల కింద మహిళలకు రుణాలు, సబ్సిడీలు అందజేస్తారు.

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

## ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత  తాండూరు సిఐ దేవయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని తాండూరు సిఐ దేవయ్య తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అచలాపూర్ గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ, నివాసితుల వివరాలను సేకరించారు. అదే విధంగా గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా, అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకున్నారా అనే కోణంలో విస్తరణ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ దేవయ్య మాట్లాడుతూ, ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఉక్కు పాదం మోపుతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా అరైవ్ అలైవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధన పాటించాలని సూచించారు. మధ్య సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, హెల్మెట్, సీట్ బాటిల్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని ఉదాహరణలతో వివరించారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఏదైనా ఆపద కలిపితే వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నేరాల అదుపులో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతులు నకిలీ పత్తి విత్తనాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని  ధృవీకరించిన విక్రేతల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, వరకట్నం వంటి సామాజిక దుష్ప్రవర్తనలను నిరోధించాలని పిలుపునిచ్చారు. మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడాలని, అవసరమైతే కౌన్సిలింగ్ తీసుకోవాలని సూచించారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 40 ద్విచక్ర వాహనదారులపై జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్ఐ ప్రసాద్, మాదారం ఎస్ఐ సౌజన్య, భీమిని ఎస్ఐ కోటేశ్వర్, కన్నేపల్లి ఎస్ఐ భాస్కర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలితాలలలో  టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ మరియు డి ఈ ఓ





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర,  డి ఈ ఓ చైతన్య జైనీ  అభినందించారు. ఏప్రిల్ 30వ తేదీ కలెక్టర్ కార్యాలయం, మరియూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియూ డి ఈ ఓ గారి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ మరియూ డి ఈ ఓ గారు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్ మరియూ డి ఈ ఓ కు వివరించారు.నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి  హరిచందన, హర్షవర్ధన్ ఇద్దరూ టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే  వరుసగా దేవీ వెంకట్ సాయి 585, అఖిల్,రోహన్ సాయి 583మార్కులు, శ్యాంశ్రీ ,రిషిత 582 మార్కులు,సాయి దీక్షిత్,రోహిత్ కృష్ణ 581 సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే  570 కి పైగా 18 మంది విద్యార్థులు 560 కి పైగా 37 మంది విద్యార్థులు, 550 కి పైగా 52 మంది విద్యార్థులు 500 మందికి పైగా 159 మంది విద్యార్థులు, 70% విద్యార్థులు  500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడ్లు,మార్కుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్ , జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో  త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. గురువారం  హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, అకడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతుల కల్పన, అధార్, అపార్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల ఎస్ఎస్సి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ఇతర పూర్తి సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఫలితాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్, ఆపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో  విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలలో అనుతీర్ణులైన వారికి సరైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను  పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల్ అక్షర కలం**



ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన నోబుల్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను 600 మార్కులకు  గాను హర్షవర్ధన్ 583 మార్కులు  అక్షిత 579, నిశాంత్ 578, రోహిత్ 577, నిశాంత్ గౌడ్ 572, నందు 571, మంజుల 569, లలిత్య రెడ్డి 565, రవి 563, పవన్ 563, విద్యార్థులకు  ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి  శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి అభినందించి హార్థిక శు భాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ  పదవ తరగతి ఫలితాలలో గద్వాల పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ లో మంచిగా చదువుకొని ఇంటర్మీడియట్ మీ భవిష్యత్తుకు కీలకమైనది కాబట్టి మంచి నిర్ణయం తీసుకొని ఉన్నతస్థాయి చదువుకోవాలి మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు నాయకులు  గట్టు తిమ్మప్ప, గడ్డం కృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్, విజయ్ కుమార్, నోబుల్ హై స్కూల్ ప్రిన్సిపల్ విజయ లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి ఉపాధ్యాయులు తిరుపతన్న, పరుశురాం యాదవ్, సురేష్  నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :ఏప్రిల్ 30, ( అక్షర కలం న్యూస్ ):**




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం  ఎట్టి పరిస్థితుల్లోను నిర్దేశించిన లక్ష్యాల మేరకు ముందుకు సాగాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేసారు. ఇందిర్మ గృహాల నిర్మాణంపై ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం రూ.5,808 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఏటా 3,500 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. గురువారం నాడు హిమాయత్ నగర్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 13 శాసనసభ నియోజకవర్గాల ఇందిరమ్మ ఇళ్ల పనుల సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెవిన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, లక్ష్మణకుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంపీలు, ఎంఎల్యేలు, ఎంఎల్సీలు, కార్పోరేషన్ ఛైర్మన్లు, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి గౌతమ్, కలెక్టర్లు, పలు విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు లేవనెత్తిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములకు సంబంధించిన అంశాలను ఆ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫారెస్ట్ క్లియరెన్సుల కారణంగా ఇళ్ల నిర్మాణం కుంటుపడటానికి వీలు లేదని పేర్కొన్నారు. కలెక్టర్లు తమ విచక్షణాధికారాలను ఉపయోగించి ఫారెస్టు భూముల పరిహారం లాంటి అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో కూడా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. కలెక్టర్లు నిబంధనల పేరుతో జాప్యం చేయకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను చేరుకోలేని అధికారులను ఉపేక్షించేది లేదని శ్రీధర్ బాబు హెచ్చరించారు.

# మే 14 లోపు పీఎం ఇంటర్న్‌షిప్ పథకానికి విద్యార్థులు, యువత దరఖాస్తు చేసుకోవాలి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**


దేశంలోని ప్రముఖ కంపెనీలలో చెల్లింపు ఆధారిత ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తూ, యువతకు వాస్తవ వ్యాపార వాతావరణంలో అనుభవం పొందే అవకాశాన్ని ప్రధాని ఇంటర్న్‌షిప్ పథకం (గావీ×గా) అందిస్తోందని మై భారత్ సంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి తెలిపారు.ఈ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం లభించడంతో పాటు, విద్యా అభ్యాసం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, భారత యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ పథకం కింద ప్రతి ఇంటర్న్‌కు నెలకు గరిష్టంగా రూ.9,000 స్టైపెండ్ అందజేయబడుతుంది. ఇందులో ఇంటర్న్‌ను నియమించే సంస్థ రూ.900 చెల్లించగా, కేంద్ర ప్రభుత్వం రూ.8,100ను నేరుగా ఇంటర్న్ బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. శిక్షణకు సంబంధించిన మొత్తం ఖర్చును సంబంధిత సంస్థ భరిస్తుంది.ఇంటర్న్‌షిప్ కాలంలో ప్రతి ఇంటర్న్‌కు జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించబడతాయి. అదనంగా, ఇతర ఖర్చుల నిమిత్తం మొత్తం కాలానికి రూ.6,000 ఒకసారి మంజూరు చేసి, రెండు విడతలుగా నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.ఇంటర్న్‌షిప్ వ్యవధి 6 నెలల నుంచి 9 నెలల వరకు ఉంటుంది. విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్ అందజేయబడుతుంది.18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, పూర్తి కాల ఉద్యోగం లేదా విద్యలో లేని యువత, అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన వారు లేదా చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు మే 14, 2026లోపు మై భారత్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.మరిన్ని వివరాలకు మై భారత్ సంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మొబైల్ నెంబర్ 9650889829లేదా మెయిల్ ఐడి ద్వారా సంప్రదించాలని కోరారు

# బీసీల సమస్యల పరిష్కారానికి సమగ్ర కృషి అవసరం

## వి. హనుమంతరావు నియామకంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ మేధావుల సంఘం

బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో బీసీ నాయకుడు వి. హనుమంతరావును బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా నియమించడాన్ని హర్షిస్తూ ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం శుభపరిణామమని పేర్కొన్నారు. అయితే, ఈ బాధ్యతను స్వీకరించిన వి. హనుమంతరావు బీసీల సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎంబీసీ కులాలకు జనాభా లెక్కల్లో సరైన ప్రాధాన్యం దక్కకపోవడం, కొన్ని కులాలను అతి తక్కువగా నమోదు చేయడం వంటి అంశాలు గంభీర సమస్యలని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దుతూ అన్ని వర్గాల బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన అనేక కులాలు ఇంకా అభివృద్ధి దిశగా ముందుకు సాగలేకపోతున్నాయని, అలాంటి వర్గాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు కొత్త సలహాదారుపై ఉందని ఎన్. ప్రభాకర్ స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా వి. హనుమంతరావు నియామకం ద్వారా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న సానుకూల దృక్పథం వెల్లడైందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీసీల హక్కులను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, రాబోయే రోజుల్లో వివిధ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు, డీసీసీబీ, డీసీఎంఎస్ వంటి కీలక స్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలు ఏకమైతేనే రాజకీయంగా బలపడతారని, తద్వారా సమాజంలో తమ స్థానం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మహిళల ప్రాతినిధ్యం అంశం కూడా ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. చట్టసభలు మరియు పార్లమెంట్‌లో మహిళలకు తగిన స్థానం కల్పించేలా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని రమాదేవి, మల్లేష్ యాదవ్, భాగ్యలక్ష్మి, వనజ తదితరులు కోరారు. మహిళలకు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, మేధావులు, మహిళా ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం బీసీల ఐక్యత, అభ్యున్నతి లక్ష్యంగా సాగింది.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సామాజిక చైతన్య స్ఫూర్తి.....శ్రీశ్రీ !

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఎప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భానుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని



సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తుస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

# "ఆహా"..! ఏమి రుచి తినరా మైమరచి...

## అర్జున్ రావు బజ్జీల బండి ఒక్కరోజు కనిపించక పోతే వన్ ఇంక్షైన్ సెంటర్ చిన్న బోయినట్లే.. డాక్టర్ తమ్మిశెట్టి సాంబశివరావు.

అక్షర కలం/ పినపాక.



అన్న పాట ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వస్తుంది.. అవును మరి అర్జున్ రావు చేతి గారెలు, బజ్జీలు ఎన్ని తిన్నా ఇంకా ఇంకా తినాలని పిస్తుందని బాపనకుంటా ప్రాంతానికి చెందిన డాక్టర్ తమ్మిశెట్టి సాంబశివరావు గురువారం తన ఆనందాన్ని క్విక్ టు డే న్యూస్ రిపోర్టర్ తో చెప్పుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా బజ్జిల బండి అంటే తెలియని వ్యక్తులు ఉండరు. విఠల్ రావు నగర్, రాజీపేట, బాపన కుంట, శివాలయం ఏరియా తదితర ప్రాంతాల్లో అర్జున్ రావు వంటకాల బండి తో ఆయా ప్రాంతాల ప్రజలకు విడరాని బంధం ఉందని అన్నారు. భోజన ప్రియులు తాము తినే ఆహారంలో నంచుకోవడం అలవాటుగా మారింది. ఇదిలా కొనసాగుతుండగా అర్జునరావు భోజన ప్రియులకు అందనంత దూరం వెళ్లిపోవడం ప్రతీ హృదిని కదిలించిందని అన్నారు. ఈ నేపథ్యంలో మొక్కవోని ధైర్యంతో అదే వృత్తిని తనయుడు శ్రీనివాస్ రావు చేపట్టడం తండ్రి లోటుని పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. రుచికరమైన వంటకాలతో భోజన ప్రియుల్ని ఇట్టే ఆకర్షిస్తున్నారు. పలు గ్రామాలకు సుపరిచితుడైన శ్రీనివాసరావుది ఓ మధ్య తరగతి కుటుంబం. ఇటు కుటుంబాన్ని పోషిస్తూ మరోవైపు జనాల మన్ననలు చూరగొంటున్న రెక్కాడితే గాని డొక్కాడని శ్రీనివాస్ ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా సహకరిద్దాం అని అన్నారు.

# జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి.

## అడ్వాన్సుడ్ సప్లమెంటరి పరీక్షలకు ప్రత్యేక తరగతులు.

## ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ అధ్యయనం గొప్ప అనుభవం.

## విద్యాశాఖ రాష్ట్రస్థాయి వీసీలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల్ అక్షర కలం



అక్షరాస్యత పరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే విద్య వారోత్సవాలు, తదితర అంశాలపై గురువారం హైదరాబాదు నుంచి విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి యోగితా రానా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026-2027 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 2700 ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్, మరుగుదొడ్లు, తదితర సౌకర్యం లేని పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్, పదో తరగతిలో ఫెయిల్ అయిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11వ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులతో శంకుస్థాపనలు చేయించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వాములు చేస్తూ విద్యా శిబిరాలు, వర్క్ షాప్ లు, బడిబాట, తదితర కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ఫిన్లాండ్ దేశంలో విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, విద్యాశాఖ అధికారుల బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. విద్యాశాఖ అధికారులతో కలిసి ఇటీవల తాను ఫిన్లాండ్ వెళ్లిన అనుభవాలను కలెక్టర్ తెలియజేశారు. ఫిన్లాండ్ దేశంలో ఐదు రోజులపాటు వివిధ విద్యాసంస్థలను సందర్శించామన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా తరగతి గదులతో పాటు ఆవరణలోని అడుగడుగునా విద్యకు సంబంధించిన అంశాలను ప్రదర్శిస్తున్నారన్నారు. తొమ్మిదో తరగతి తర్వాత ఎవరైనా సరే వృత్తి విద్యా కోర్సులు అభ్యసించేందుకు అక్కడ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి తరగతి గదిలో సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన ఒక టీచర్ తో పాటు మరో ఇద్దరు సహాయ ఉపాధ్యాయులు కూడా బోధన చేయడం చూశామన్నారు. తరగతి గదితో పాటు మైదానంలో, విద్యాసంస్థకు సంబంధించిన అన్ని విభాగాల్లో గోడ గడియారాలు ఉండడంతో చాలా చోట్ల బెల్ కు ప్రాధాన్యత ఉండదన్నారు. అంటే విద్యార్థులు తమ టైం టేబుల్ అనుసరించి క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తున్నారన్నారు. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా అక్కడ ఏడవ తరగతి నుంచి విద్యార్థులకు లాప్టాప్ లను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు తమ మాతృభాష ఫినిష్ తో పాటు జర్మన్, ఆంగ్ల భాషలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రాజెక్ట్ వర్కతోపాటు , లెసన్ ప్లాన్లను పక్కాగా అనుసరిస్తూ అక్కడి విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ఫిన్లాండ్ దేశంలో అనుసరిస్తున్న విద్యా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుని జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# బీసీ కులగణన లేకపోతే జనగణన బహిష్కరణ

## ప్రధాని పర్యటన అడ్డుకుంటాం: పీయూ బీసీ విద్యార్థి సంఘం




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 అక్షర కలం : జనగణనలో బీసీ కులగణనను చేర్చాలని డిమాండ్ చేస్తూ పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. మే 9 నుంచి ప్రారంభమయ్యే జనగణనలో బీసీ లెక్కలు నమోదు చేయకపోతే బీసీ సమాజం మొత్తం జనగణనను బహిష్కరిస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ... దేశంలో అత్యధిక జనాభా బీసీలదేనని, వారి గణాంకాలను నమోదు చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. 1872 నుంచి ప్రతి పది సంవత్సరాలకు జనగణన జరుగుతున్నా, 1931 తర్వాత బీసీ లెక్కలు వెల్లడించలేదని పేర్కొన్నారు. "వన్యప్రాణులకు కూడా లెక్కలు ఉన్న దేశంలో బీసీలకు మాత్రం లెక్కలు లేకపోవడం విచారకరం" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో బీసీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుత జనగణనలో ఆ అంశాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. దీనివల్ల బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో రావాల్సిన అవకాశాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. మహిళా బిల్లుపై మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, బీసీ మహిళల సబ్‌కోటాపై స్పందించకపోవడం పట్ల ప్రశ్నలు లేవనెత్తారు. జనగణనలో ప్రస్తుతం ఉన్న 33 ప్రశ్నలతో పాటు 34వ ప్రశ్నగా బీసీ/ఓబీసీ వివరాలను చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మే 10న తెలంగాణకు రానున్న ప్రధాని పర్యటనను అడ్డుకునేందుకు కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. నాన్‌టీచింగ్ అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన కులగణనలో బీసీలను తగ్గించి చూపడం దుర్మార్గమన్నారు. పీయూ జేఏసీ అధ్యక్షుడు పోలే నరేందర్ మాట్లాడుతూ బీసీలకు సరైన వాటా దక్కేలా కేంద్ర ప్రభుత్వం ఖచ్చితమైన గణాంకాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచందర్, కిషోర్, ఆంజనేయులు, నూర్ మహమ్మద్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఈశ్వర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవం:

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, భక్తి సమృద్ధి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చింతకుంట గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈశ్వర ఆంజనేయ స్వామి వారి వార్షిక( జాతర ) మహోత్సవం అద్భుతంగా జరిగింది. గురువారం (ఏప్రిల్ 30, 2026) ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ ఉత్సవాలు గ్రామవాసులు, చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో నిండిపోయాయి. ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి, లతో పాటు పెద్ద చింతకుంట గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి భక్తిమయ దర్శనం పొందారు. ఉత్సవాలు దేవాలయం నుండి జలది బిందె (జలాభిషేక బిందె)తో ప్రారంభమయ్యాయి. భక్తులు 'జై అన్జనేయా' గొంతులు వెలుగొంటూ స్వామివారిని అభిషించారు. అదేవిధంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత పెద్ద హోమకుండంలో వేదోచ్చారులు నిర్వహించిన హోమకార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రోచ్చారణలు, స్వామివారి మహిమలు ప్రస్తావనలు జరిగాయి. భక్తుల సంక్షేమానికి అన్నదాన కార్యక్రమం కూడా ఆకట్టుకున్నది. సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు వంటలు, త్రావైద్యాలు పంచారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సేవా భావాన్ని పెంచిందని స్థానికులు చెప్పుకొన్నారు. జాతర మహోత్సవం గ్రామ శాంతి, సమృద్ధిని తీసుకొస్తుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# గ్రామీణ యువతకు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు -- డీన్ దయాల్ ఉపాధ్యాయ కౌశల్య యోజన కిట్ల పంపిణీ

మహబూబ్ నగర్, ఏప్రిల్ 30 (అక్షర కలం):

గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అమలు చేస్తున్న దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద విద్యార్థులకు ఉచిత కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఈ.జి.ఎమ్.ఎమ్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, క్యాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు నైపుణ్యాల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మరియు శిక్షణా సంస్థల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా చందు యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో సెంటర్ కో-ఆర్డినేటర్ పద్మ, కరెస్పాండెంట్ సునయ పర్వీన్, సెంటర్ మేనేజర్ రవి కుమార్, జి.డి.ఎ ట్రైనర్స్ ఫయాజ్, సభా, కంప్యూటర్ ఫ్యాకల్టీ దినేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పంపిణీ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## శాంట్నర్ స్థానంలో కేశవ్ మహరాజ్

ఐపీఎల్ 2026లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న ముంబయి ఇండియన్స్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఆ జట్టు ప్రధాన స్పిన్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ భుజం గాయం కారణంగా ఈ సీజన్ నుండి వైదొలిగారు. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో ఆయనకు ఈ గాయమైంది. శాంట్నర్ స్థానంలో దక్షిణాఫ్రికా వెటరన్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌ను ముంబయి జట్టులోకి తీసుకుంది.






## ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి మిచెల్ స్టార్క్


ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమై సగం మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త అందింది. ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఎట్టకేలకు తన ఫ్రాంచైజీతో చేరాడు. క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి నిరభ్యంతర పత్రం లభించడంతో స్టార్క్ ఢిల్లీ జట్టులో చేరినట్లు యాజమాన్యం ధృవీకరించింది. మెగా వేలంలో రూ. 11.75 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ స్టార్ బౌలర్ అందుబాటులోకి రావడం ఢిల్లీ బౌలింగ్ విభాగానికి కొండంత అండగా మారనుంది. మిచెల్ స్టార్క్ ఈ ఏడాది జనవరి చివరి వారం నుండి ఎటువంటి పోటీ క్రికెట్ ఆడలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన బిగ్ బాష్ లీగ్ లో సిడ్నీ సిక్సర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో ఆయన గాయపడ్డారు. బౌండరీ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో స్టార్క్ ఎడమ భుజం మరియు మోచేతికి తీవ్రమైన గాయమైంది. ఈ గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించడం ఆలస్యం కావడంతో, ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు ఆయన దూరం కావాల్సి వచ్చింది. ఇప్పటివరకు ఢిల్లీ ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో స్టార్క్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది.

## కోహ్లీ మోస్ట్ ఎమోషనల్ మూమెంట్..

డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ దుమ్మురేపుతోంది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన ఆర్‌సీబీ.. 10 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడుతోంది. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన తరువాత విరాట్ కోహ్లీ తొలిసారి తన సొంత మైదానం ఢిల్లీలో ఆడనున్నాడు. తన కెరీర్‌లో తొలిసారిగా ఐపీఎల్ ట్రోఫీని అందుకున్నప్పుడు కోహ్లీ ఎలా ఉన్నాడో ఆర్‌సీబీ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా వెల్లడించాడు. జియోస్టార్ 'ది కృనాల్ పాండ్యా ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడుతూ.. ట్రోఫీకి అత్యంత అర్హుడు విరాట్ కోహ్లీ, ఆర్‌సీబీ అభిమానులు అని అన్నాడు. మొదటి సీజన్ నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీ టీమ్‌లో అంతర్భాగం అయయాడని.. ట్రోఫీ గెలిచినప్పుడు భావోద్వేగానికి గురికావడం చూడటం చాలా ప్రత్యేకమైనదని అన్నాడు. విరాట్ కోహ్లీ ఏడవడం చూడటం.. మీరు అభిమాని అయినా లేదా జట్టులో భాగమైనా.. ప్రతిఒక్కరికీ ఒక భావోద్వేగ క్షణం. చెన్నైతో ఆడి బస్సులో బయటకు వెళ్తున్నప్పుడు ఆర్‌సీబీ ప్రజలకు ఎంతో ప్రేమ ఉందో చూశా.. ఆ రోజు నేను అభిమానుల కోసం మనం తప్పకుండా కప్ గెలవాలని చెప్పాను. నేను ఆ మాట అన్నందుకు.. ఫైనల్‌లో గెలిచి మేము కల నెరవేర్చగలిగినందుకు సంతోషంగా ఉంది. ఈ ట్రోఫీకి అందరికంటే ఎక్కువగా అభిమానులే అర్హులు.. అలాగే విరాట్ కూడా.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA




## లుక్ టెస్ట్ పూర్తయ్యింది

### చిరు –బాబీ కాంబినేషన్‌లో మూవీ

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి – బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.





## మా ఇంటి బంగారం ప్రమోషన్స్

### ఇంకా మొదలు పెట్టని నటి సమంత

ఈ మధ్య కాలంలో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టంగా మారింది. ఒకప్పుడు స్టార్ హీరో, స్టార్ హీరోయిన్ సినిమా వస్తోంది అంటే చాలు.. అది ఎలా ఉన్నా కూడా ఫ్యాన్స్ హిట్ చేసేవారు. కానీ, ఇప్పటి జనరేషన్ అలా కాదు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే కంటెంట్ ఉంటేనే హిట్ చేస్తున్నారు. కంటెంట్ తో పాటు ప్రమోషన్స్ ని కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే ఈ మధ్య స్టార్ హీరోలు సైతం సరికొత్తగా ప్రచారాలు చేస్తూ తమ సినిమాను ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. అయితే తాజాగా స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్ళలేకపోయారు అని టాక్ నడుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా.. ఇంకోపక్క హీరోయిన్ గా చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం.

## వరుస సినిమాలతో బాలయ్య బిజీ

నందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సైదులు పరిస్థితి నిలకడగా ఉంది

### అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

### మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశం






**అక్షరకలం నల్గొండ**

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, బచ్చన్న గూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కొప్పుల సైదులు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశాల మేరకు గురువారం అయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి సైదులు చికిత్స పొందుతున్న నల్గొండ లోని ఆసుపత్రికి వెళ్లి కొప్పుల సైదులను పరామర్శించారు. ఆస్పత్రి వర్గాల ద్వారా కొప్పుల సైదులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి. యడవల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో బచ్చన్న గూడెంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని దింపుకోవడం లేదని ఆరోపిస్తూ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కొప్పుల సైదులు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారని, విషయం తెలిసిన వెంటనే సైదులును 108 లో నల్గొండ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. సైదులు త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను ఆదేశించారని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా సహకార అధికారి, పౌరసరఫరాల అధికారులు,పిఏసిఎస్ సిబ్బంది ఆసుపత్రి వద్దనే ఉండి ఎప్పటికప్పుడు సైదులు ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తాటికోలెలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'




**అక్షరకలం దేవరకొండ**

మండలంలోని తాటికోలె గ్రామంలో గురువారం తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త ఆర్.సుశీల మాట్లాడుతూ, విచక్షణారహితంగా ఎరువులు వాడకుండా, పంట మార్పిడి పద్ధతులతో సాగు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. శాస్త్రవేత్త డా. బి.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించాలని, సాగునీటి పొదుపు అవసరమని వివరించారు. ఏడీఏ శ్రీలక్ష్మి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏఓ రవికుమార్ శాస్త్రవేత్తల సలహాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ వీరయ్య, అమర్సింగ్, ఉపసర్పంచ్ వెంకటయ్య, ఏఈఓ అమూల్య,ఆదర్శ రైతులు సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి వద్ద బోల్తా పడ్డ బొలెరో

### హైవేపై నిలిచిన రాకపోకలు

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ప్లాస్టిక్ బస్తాల లోడుతో వెళ్తున్న ఒక బొలెరో వాహనం అకస్మాత్తుగా టైరు పేలిపోవడంతో అదుపుతప్పి రోడ్డుపైనే బోల్తా పడింది. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఈ వాహనం ఒక్కసారిగా బోల్తా పడటంతో, అందులోని ప్లాస్టిక్ బస్తాలన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. దీని ప్రభావంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు



చేపట్టారు. క్రేన్ సహాయంతో బోల్తా పడ్డ వాహనాన్ని, రోడ్డుపై పడిపోయిన బస్తాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణహాని జరగలేదని ప్రాథమిక సమాచారం అందుతోంది.

# మాట తప్పని "మనసు"

### పేదల పాలిట అండగా కోమటిరెడ్డి దంపతులు

### 151 మంది విద్యార్థులకు 24.5 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ

### ఇద్దరు చిన్నారులకు భరోసా

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

మాట తప్పని.. మడమ తిప్పని నైజం.. అంటే అది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వానికి నిదర్శనం. రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే మానవతావాదిగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఇటీవల జరిగిన రెండు వేర్వేరు సంఘటనలు ఆయన సేవా దృక్పథానికి అద్దం పడుతున్నాయి.

### కంటతడి పెట్టించిన శివాని ఆవేదన..

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో, 21 ఏప్రిల్ 2026న ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 151 మంది విద్యార్థులకు రూ. 24,50,000 నగదు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేదికపై ఒక విషాదకర సంఘటన అందరినీ కలచివేసింది.దేవరకొండ నియోజకవర్గం, గుడిపల్లి మండలం, పోల్కంపల్లి గ్రామానికి చెందిన దోటి శివాని, మర్రిగూడ కస్తూరిబా కళాశాలలో ఇంటర్ చదువుతూ ద్వితీయ స్థానం సాధించింది. బహుమతి అందుకునే



సమయంలో ఆమె తన తమ్ముడు దోటి శివ క్యాన్సర్‌తో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. శివాని మాటలు విన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆయన ధర్మపత్ని, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి చలించిపోయారు. అక్కడికక్కడే ఆ బాలుడికి అండగా ఉంటామని మాట ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి, తన మాట ప్రకారం రూ. 1,00,000 తక్షణ ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, వైద్యం కోసం రూ. 2.5 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

### అవయవ లోపంతో బాధపడుతున్న చిన్నారికి అభయం..

మరో ఘటనలో, మునుగోడు పట్టణానికి చెందిన రాచమళ్ల సత్యనారాయణ కుమారుడు రాచమళ్ల మోక్షిత్ (5 ఏళ్లు) గత కొంతకాలంగా మల్టీ ఆర్గాన్ డిసీస్ (అవయవ వ్యవస్థ



వైఫల్యం) తో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఎల్.బి. నగర్‌లోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి పరిస్థితిని వివరించడానికి తల్లిదండ్రులు హైదరాబాద్‌లో రాజగోపాల్ రెడ్డి ని కలిశారు.తల్లిదండ్రుల బాధను చూసి చలించిన రాజగోపాల్ రెడ్డి, వెంటనే స్పందించిరెయిన్ బో ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్లతో స్వయంగా మాట్లాడారు.బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2,50,000 తక్షణ ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న వారిని వెతికి పట్టుకొని మరీ సాయం చేయడం, ఇచ్చిన మాట కోసం ఎంతటి రిస్క్ అయినా తీసుకోవడం రాజగోపాల్ రెడ్డి నైజం. విద్యార్థులకు చేయూతనిస్తూనే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారులను ఆదుకుంటూ ఆయన మునుగోడు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. కోమటిరెడ్డి దంపతుల ఈ మానవతా దృక్పథంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# విద్యా విప్లవానికి నాంది

### కొండమల్లేపల్లిలో రూ.200 కోట్లతో సమీకృత పాఠశాలకు శంకుస్థాపన

### సమాజ మార్పునకు విద్యే మార్గం

### మండలి చైర్మన్ గుత్తా, మంత్రి కోమటిరెడ్డి

**అక్షరకలం దేవరకొండ**





నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి శివారులో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తోంది. విద్య కోసం ప్రభుత్వం రూ.23,000 కోట్లు కేటాయించిందని, 29 వేల పాఠశాలల్లో 18.50 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. డిండి, నక్కలగండి, పెల్లిపాకల ప్రాజెక్టులు పూర్తయితే దేవరకొండ ప్రాంతం రెండేళ్లలో సస్యశ్యామలం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### సమాజ మార్పునకు విద్యే మార్గం...

కులమతాలకు అతీతంగా 2,563 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునేలా ఈ పాఠశాలలను రూపొందించారు. ఏడాదిలోపు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల తరహాలో బస్సు సౌకర్యం కల్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు.నల్గొండ - డిండి మధ్య రూ. 324 కోట్లతో ఫోర్ లేన్ రహదారి, నెరేడుగొమ్ములో 132/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల కోసం రూ.13,000 కోట్లతో టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు.

### అభివృద్ధియే నా లక్ష్యం...

దేవరకొండ, కొండమల్లేపల్లి ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి రెండింటినీ విలీనం చేయడమే తన చేయమని ఎమ్మెల్యే బాల



నాయక్ అన్నారు.? దేవరకొండ జూనియర్ కళాశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి, దానికి జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని మంత్రిని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.90 కోట్ల ప్రతిపాదనలను ఆమోదించాలని, పెల్లిపాకల, నక్కలగండి ప్రాజెక్టుల అడ్డంకులను తొలగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూమారుమూల గిరిజన ప్రాంత విద్యార్థులకు ఈ సమీకృత పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని, చదువుతో పాటు విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఇది వేదికగా మారుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ ఎస్ఈ బాల ప్రసాద్, ఆర్డీఓ రమణారెడ్డి, డీఈఓ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్‌పై వేధింపులకు ఏడేళ్ల కఠిన శిక్ష

### రెండు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశం

**అక్షర కలం : నార్కట్‌పల్లి**

మైనర్ బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టిన ఉన్మాదికి న్యాయస్థానం సరైన శిక్ష విధించింది. ఆరేళ్ల క్రితం నార్కట్‌పల్లి మండలంలో సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితుడికి ఏడేళ్ల కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది.?2018, ఏప్రిల్ 20న నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన ఉప్పందల దుర్గాప్రసాద్ అనే వ్యక్తి, ఒక మైనర్ బాలికను తన ద్విచక్ర వాహనంపై బలవంతంగా తీసుకెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో అత్యాచారయత్నం చేశాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో భయపడిన నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 504, 506 సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ?ఈ కేసును సుదీర్ఘంగా విచారించిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు, సాక్ష్యాధారాలను పరిశీలించి దుర్గాప్రసాద్‌ను నిందితుడిగా నిర్ధారించింది. నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష మరియు 4,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. బాధిత బాలిక పట్ల మానవత్వంతో స్పందించిన కోర్టు, ఆమెకు 2 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ?ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో పోలీసులు కీలక పాత్ర పోషించారు. అప్పటి ఎస్సై గోవర్ధన్, ప్రస్తుత ఎస్సై విష్ణు ఆధారాలను పక్కాగా సేకరించారు. కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ తన బలమైన వాదనలతో నిందితుడి నేరాన్ని నిరూపించారు.






# సప్లమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణతే ధ్యేయం

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక బాసట

రెమిడియల్ తరగతులతో విజయమే లక్ష్యం

ఫెయిల్ అయిన ఇంటర్ విద్యార్థుల కోసం కలెక్టర్ ప్రత్యేక చొరవ

ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా కి వివరించిన కలెక్టర్ చంద్రశేఖర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాదించేందుకు రెమిడియల్ (ప్రత్యేక) తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణకు తెలియజేసారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా విద్య, ఇంటర్ విద్యా శాఖ అధికారులతో ఇంటర్,పదవతరగతి ఫలితాలుఅమ్మ ఆదర్శ పాఠశాల పనులు,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు,రేమిడియల్ తరగతులను జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరిస్తు నల్గొండ జిల్లాలో 15 ఇంటర్ కళాశాలలు ఉన్నాయని, మొదటి,రెండవ సంవత్సరాల పరీక్షలు రాసిన విద్యార్థులలో 1982 మంది ఫెయిల్ అయ్యారని,వారికి ఏప్రిల్ 18 నుండే హాఫ్ లైన్ లో రేమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సప్లమెంటరీ పరీక్షలలో వారు ఉత్తీర్ణులయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ప్రిన్సిపాల్ సెక్రటరీ పాఠశాల టాయిలెట్లు,ఇతర చిన్న చిన్న మరమ్మతులు,అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, ఈ డబ్ల్యు ఐడిసి ఎస్ ఈ బలప్రసాద్,డి ఈ ఓ భిక్షపతి, తదితరులు హాజరయ్యారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధం

తృటిలో తప్పిన ప్రాణాపాయం

రాయినిపాలెం శివారులో విషాద ఘటన

కన్నీరుమున్నీరవుతున్న బాధిత రైతు

**అక్షరకలం దేవరకొండ**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక పేద రైతుకు కోలుకోలేని దెబ్బ తీసింది. కిందికి వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి, గడ్డి కట్టలతో వెళ్తున్న ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైన ఘటన గుడిపల్లి మండలం రాయినిపాలెం గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. మేకలవారిగూడెం గ్రామానికి చెందిన రైతు మేకల లక్ష్మయ్య రాయినిపాలెం గ్రామం నుండి తన ట్రాక్టర్‌లో సుమారు 200 గడ్డి కట్టలను లోడ్ చేసుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. రాయినిపాలెం గ్రామ శివారులోకి రాగానే, రోడ్డుపై ప్రమాదకరంగా వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు గడ్డి కట్టలకు తగిలాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ట్రాక్టర్ ట్రాలీకి వేగంగా వ్యాపించాయి.

### సర్వం కోల్పోయిన రైతు...

మంటలు భారీగా ఎగసిపడటంతో ట్రాక్టర్ ట్రాలీతో పాటు అందులోని 200 గడ్డి కట్టలు పూర్తిగా బూడిదయ్యాయి. సమయస్ఫూర్తితో డ్రైవర్ కిందకు దూకేయడంతో ప్రాణనష్టం తప్పింది. ఏడాది పొడవునా పశువుల కోసం నిల్వ చేసుకున్న గడ్డితో పాటు, జీవనాధారమైన ట్రాక్టర్ కాలిపోవడంతో బాధిత రైతు లక్ష్మయ్య కన్నీరుమున్నీరవుతున్నాడు.

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..

ఈ ప్రాంతంలో విద్యుత్ తీగలు లూజ్‌గా ఉండి కిందికి వేలాడుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. వారి నిర్లక్ష్యం వల్లే ఈ రోజు నా పొట్ట కొట్టారు అని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తీగలు సరిచేయాలని పలుమార్లు విన్నవించినా విద్యుత్ శాఖ స్పందించలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చట్టబద్ధమైన దత్తతతో పూర్తి ప్రయోజనాలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

చట్టబద్ధమైన దత్తత ప్రక్రియతో తల్లిదండ్రులుగా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దత్తత కార్యక్రమాలు అండ్ ఫోస్టర్ కేర్ అవగాహన జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాములు మాట్లాడుతూ, మిషన్ వాత్సల్య పథకం క్రింద చట్టబద్ధ దత్తత విధానం గురించి అవగాహన కల్పిస్తూ చట్టబద్ధంగా దత్తత పొందడం ద్వారా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. చట్టబద్ధ, చట్టవిరుద్ధ దత్తత మధ్య తేడాలను వివరించారు. మరిన్ని వివరాలు, సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. దత్తత తల్లిదండ్రులు దత్తతకు ముందు, దత్తత తరువాత తమ అనుభవాలను పంచుకుంటూ చట్టబద్ధ దత్తత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చట్టబద్ధ దత్తత ప్రక్రియను సులభతరం చేయడానికి హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించడం జరిగిందని, వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యుటీలు, ఆశా సూపర్వైజర్లు, దత్తత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శతాధిక కవి సమ్మేళనంలో మండల వాసి కవితకు ద్వితీయ స్థానం

**మందమర్రి, ఏప్రిల్ 30 అక్షర కలం:**



మహాకవి శ్రీసి జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర విశ్వసాహితి కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శతాధిక సమ్మేళనంలో ఆశు కవిత నగదు బహుమతి పోటీలో మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన యువ కవి కాపురపు రవి కుమార్ (విరాగి) రచించిన కవితకు ద్వితీయ స్థానం దక్కింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో వైశాఖీ కవితా తరంగణి పేరున నిర్వహించిన రాష్ట్ర స్థాయి శతాధిక కవి సమ్మేళనంలో ఆశు కవిత నగదు బహుమతుల పోటీల్లో నవ ప్రపంచపు పునాది శ్రీశ్రీ శీర్షికన విరాగి రచించిన కవితకు ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, విశ్వసాహితీ కళావేదిక చైర్మన్ కొల్లి రమావతి, జాతీయ కార్యదర్శి శుభాకాంక్షలు తెలిపారు.

# అడ్మిషన్ల పేరుతో "కన్సల్టెన్సీ" మాయాజాలం.!

పెద్ద కాలేజీలంటూ లక్షల ఫీజులు..

తీరా చేరాక కనిపించని కన్సల్టెంట్లు

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

తల్లిదండ్రులకు నిపుణుల హెచ్చరిక..!

**అక్షరకలం, చండూరు**




పదవ తరగతి ఫలితాలు వెలువడటంతో విద్యార్థుల తల్లిదండ్రుల చుట్టూ అడ్మిషన్ల కన్సల్టెన్సీల వేట మొదలైంది. తమ పిల్లలను ఏ కాలేజీలో చేర్పించాలి, ఏ కోర్సు బాగుంటుందని సందిగ్ధంలో ఉన్న తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని కొన్ని మధ్యవర్తిత్వ సంస్థలు రంగంలోకి దిగుతున్నాయి. మాయమాటలతో, ఆకర్షణీయమైన ప్రకటనలతో తల్లిదండ్రుల ఇళ్ళ చుట్టూ తిరుగుతూ తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాయి.

### మాయమాటలు నమ్మి మోసపోకండి...

ఈ కన్సల్టెన్సీ నిర్వాహకులు పెద్ద పెద్ద కార్పొరేట్ కాలేజీల పేర్లు చెప్పి, అక్కడ అద్భుతమైన సదుపాయాలు ఉంటాయని, తాము నిరంతరం అందుబాటులో ఉంటామని నమ్మిస్తారు. తీరా లక్షలాది రూపాయల ఫీజులు కట్టించి అడ్మిషన్ ఇప్పించిన తర్వాత, వారు ఫోన్లు ఎత్తడం గానీ, కాలేజీలో సమస్యల గురించి పట్టించుకోవడం గానీ చేయడం లేదని పలువురు బాధితులు వాపోతున్నారు.

### నిజానిజాలు విచారించాకే నిర్ణయం తీసుకోండి..

కన్సల్టెంట్లు చెప్పిన విషయాలను గుడ్డిగా నమ్మకుండా, తల్లిదండ్రులు స్వయంగా రంగంలోకి దిగాలి. మీరు చేర్పించాలనుకుంటున్న కాలేజీని నేరుగా సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, బోధనా సిబ్బంది అనుభవం, గత ఫలితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఫీజుల విషయంలో కూడా నేరుగా కాలేజీ యాజమాన్యంతోనే మాట్లాడి స్పష్టత తీసుకోవాలి. సరైన విచారణ జరిపిన తర్వాతనే పిల్లలను అడ్మిట్ చేయాలని, ఆవేశంతో కాకుండా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో ముష్టికుంట్ల వాసికి రూ. 2.25 లక్షల ఎల్ఓసీ మంజూరు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.. ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా అండగా నిలిచారు. బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఖాసీం సాహెబ్ భార్య షేక్.అమీరున్ దీర్ఘకాలిక కీళ్ళ వ్యాధితో బాధపడుతూ.. మెరుగైన వైద్యం కోసం సాయం చేయాల్సిందిగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని గతంలో కలిసి విన్నవించుకుంది. వెంటనే స్పందించిన ఎంపీ సిఫారసు చేయగా.. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్ )లో మెరుగైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (రూాజ) ద్వారా రూ. 2,25,000 మంజూరయ్యాయి. ఈ మంజూరు పత్రాన్ని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ధరావత్ రామ్మూర్తి నాయక్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ బోనకల్ మండల నాయకులు బోయినపల్లి మురళి తదితరులు అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి ప్రత్యేక చొరవ తీసుకున్న ఎంపీ రఘురాం రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 30:**

సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వంగ రాజేశ్వర్ రెడ్డి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.రైతులు తాగునీటి సమస్యను వివరించగా, వెంటనే స్పందించిన



ఆయన తన వంతుగా ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం ముఖ్యమని పేర్కొన్నారు. ఇక వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో రైతుల్లో కొంత ఊరట నెలకొంది.రైతుల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా వంగ రాజేశ్వర్ రెడ్డి మరోసారి తన బాధ్యతను చాటుకున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## జాబ్ కార్డుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్;

- ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పిస్తాం!





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)

నర్వ; ఉపాధి హామీ పనుల పరిశీలనకు వచ్చిన డీఆర్డీఓకు రాంపూర్ సర్పంచ్ విజ్ఞప్తి రాంపూర్ (నారాయణపేట): గ్రామీణ ప్రాంతాల్లో 100 జాబ్ కార్డులకు పైగా గత రెండేళ్లుగా ఉపాధి లేకపోవడంతో కూలీలు కష్టపడుతున్నారు. ఈ సమస్యను గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు వివరించినా చర్యలు తీసుకోలేదని రాంపూర్ గ్రామ సర్పంచ్ బీసమొల్ల నాగరాజ్ తెలిపారు. ఉపాధి హామీ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గ్రామానికి వచ్చిన డీఆర్డీఓ మొగులప్పకు సర్పంచ్ కూలీల సమస్యలు వివరించారు. జాబ్ కార్డుల పునరుద్ధరణ, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి ఉపాధి, పెండింగ్ కూలీల డబ్బుల మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై స్పందించిన డీఆర్డీఓ మొగులప్ప, దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పిఎండిడికేవై లో జోగులాంబ గద్వాల జిల్లా ముందుండాలి.



గద్వాల అక్షర కలం

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎండీడీకేవై లో జోగులాంబ గద్వాల జిల్లా ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పిఎండిడికేవై (ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన) అమలుపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. డేటా ఆధారిత పాలన ద్వారా జిల్లాలో అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి శాఖ తమ పనితీరును ఖచ్చితమైన సంఖ్యలతో ప్రతిబింబిస్తూ, లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలను సరిగ్గా నిర్దేశిత పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. "సున్నా" నమోదు చేయకుండా, చేసిన ప్రతి పనిని డేటాలో చూపించాలని, చిన్న పురోగతినైనా నమోదు చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.గత సంవత్సరంతో పోల్చి ప్రస్తుత పురోగతిని చూపించడం ద్వారా పనితీరు మెరుగవుతుందని, ప్రతి నెల సమీక్ష ద్వారా డేటాను సరిచేసుకుంటే నివేదికలు మరింత నాణ్యతగా ఉంటాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, పథకం సూచికలను సక్రమంగా అమలు చేస్తే, ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, డిఆర్డిఓ ముషాహిదా బేగం, పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మే 1న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం శిల్పారామంలో మెగా జాబ్ మేళా.

మెగా జాబ్ మేళాలో సుమారు 100 ఐ టి., నాన్ ఐ.టి.,ఫార్మా ,ఇతర కంపెనీల ద్వారా యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

గద్వాల్ అక్షర కలం 10 వ తరగతి పెయిల్ అయిన విద్యార్థుల నుండి బి.టెక్.,ఫార్మా,ఇంటర్,డిగ్రీ,పి.జి.చదివిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్10,000 మంది నిరుద్యోగ యువత పాల్గొనే అవకాశం

క్యూఆర్ కోడ్ ద్వారా మొబైల్ నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుమెగా జాబ్ మేళాలో పాల్గొననున్న రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు,రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర యువజన, క్రీడల శాఖ, పరిశ్రమలు,ఐ.టి.మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మెగా జాబ్ మేళా ను మే 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రమ చుక్కల సాక్షిగా.. సాగుతున్న లోక ప్రగతి.!

## శ్రమైక జీవన సౌందర్యానికి 'మేడే' సలాం
## గెజిట్ దాటని చట్టాలు.. గాయాన్ని తాకని హస్తాలు..!
## శ్రమను గౌరవిద్దాం.. శ్రామికుడికి అండగా నిలుద్దాం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నింగికెగిసే మహానగరాల మేడలైనా.. దేశానికి వెన్నెముకలా నిలిచే రైలు పట్టాలైనా.. ఆఖరికి మనం తినే ప్రతి మెతుకైనా.. దాని వెనుక ఒక కార్మికుడి చెమట చుక్క దాగి ఉంది. ఎండనక, వాననక, రేయింబవళ్లు కష్టపడి ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక శక్తిని స్మరించుకునే రోజే మే 1 అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం.

### మట్టిలో మాణిక్యాలు.. శ్రమలో ధృవతారలు..


నేడు మనం అనుభవిస్తున్న ఎనిమిది గంటల పనిదినం ఊరికే రాలేదు. అది చికాగో వీధుల్లో కార్మికులు చిమ్మిన రక్తపు ధారల ఫలితం. ఆ పోరాట స్ఫూర్తితోనే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకం తమ హక్కుల కోసం గళం విప్పుతోంది. నిర్మాణ రంగం.. ప్రాణాలకు తెగించి ఆకాశహర్మ్యాలను నిర్మించే భవన నిర్మాణ కార్మికులు.పరిశ్రమలు.. యంత్రాలతో పోటీపడుతూ దేశ ఆర్థిక చక్రం ఆగకుండా చూసే పారిశ్రామిక వేత్తలు.పారిశుధ్యం.. ఊరు వాడ శుభ్రంగా ఉంచేందుకు తమ ఆరోగ్యాన్ని



పణంగా పెట్టే పారిశుధ్య కార్మికులు.అసంఘటిత రంగం.. డెలివరీ బాయ్స్ నుండి ఇంటి పని మనుషుల వరకు ప్రతి ఒక్కరూ ఈ సమాజ నిర్మాణంలో భాగస్వాములే.

### -సవాళ్లు - సమస్యలు..

అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఒకవైపు ఉంటే, మరోవైపు కార్మికుల జీవితాల్లో అభద్రత నీడలు కమ్ముకుంటున్నాయి. తక్కువ వేతనాలు.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరగని కనీస వేతనాలు. భద్రత లేమి.. పని ప్రదేశాల్లో సరైన రక్షణ పరికరాలు లేక జరుగుతున్న ప్రమాదాలు. సామాజిక రక్షణ.. పింఛను, వైద్య సదుపాయాలు అందక ఇబ్బంది పడుతున్న అసంఘటిత రంగ కార్మికులు. చెమట చుక్కకు విలువ కట్టలేం.. శ్రమకు సాటి మరొకటి లేదు. కార్మికుడి కష్టం పునాది అయితేనే, దేశ ప్రగతి అనే భవనం నిలబడుతుంది.ార్మికుడు అంటే కేవలం ఒక పనిచేసే వ్యక్తి కాదు, ఈ సమాజానికి వెన్నుముక. వారి హక్కులను గౌరవించడం, వారికి కనీస అవసరాలు కల్పించడం ప్రతి ప్రభుత్వం, ప్రతి పౌరుడి బాధ్యత. 'విశ్వనరుడు' కార్మికుడికి ఈ మేడే సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం. కార్మిక లోకానికి మే డే శుభాకాంక్షలు.



### శ్రమ నీడన నిలవని చట్టం... --- శ్రమజీవుల సంక్షేమంలో లేబర్ శాఖ పాత్ర ఎంత.?

నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం. "కార్మికులారా ఏకం కండి అన్న నినాదం పుట్టి శతాబ్దాలు గడుస్తున్నా, నేటికీ శ్రమజీవి బతుకు చిత్రం మారలేదు. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలిచే కార్మికుడికి రక్షణగా ఉండాల్సిన లేబర్ శాఖ, నేడు కేవలం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వస్తున్నాయి. కార్మికుడికి అండగా ఉండాల్సిన వ్యవస్థ.. ఎక్కడ ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్మిక శాఖ ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టాలి

కనీస వేతనాల అమలు... పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అందేలా చూడటం. పని ప్రదేశంలో భద్రత.. ప్రమాదాలు జరగకుండా నివారించడం, జరిగితే తక్షణ పరిహారం ఇప్పించడం. సామాజిక భద్రత.. ఈఎస్ఐ , పీఎఫ్ వంటి సౌకర్యాలు అసంఘటిత రంగ కార్మికులకు కూడా వర్తించేలా చేయడం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. అనేక ప్రైవేట్ సంస్థల్లో పని వేళలు 8 గంటలు దాటినా, ఓవర్ టైం (ఓటీ ) చెల్లింపులు నామమాత్రంగానే ఉంటున్నాయి. దీనిని పర్యవేక్షించాల్సిన సిబ్బంది కొరత లేబర్ శాఖను వేధిస్తోంది. అసంఘటిత రంగం... అనాథలైన కార్మికులు మన దేశంలో దాదాపు 90 శాతం పైగా కార్మికులు అసంఘటిత రంగంలోనే (భవన నిర్మాణ రంగం, వ్యవసాయం, చిరు వ్యాపారాలు) ఉన్నారు. నమోదు ప్రక్రియలో జాప్యం.. ఈ-శ్రమ్ వంటి పోర్టల్స్ ఉన్నా, నిరక్షరాస్యత కారణంగా చాలా మంది ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. వలస కూలీల గోడు.. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లే కూలీలకు కనీస వసతులు, భద్రత కల్పించడంలో లేబర్ శాఖ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని కార్మిక లోకం ఆరోపిస్తుంది.అయితే రెక్కలు ముక్కలు చేసుకుని చేసే పనికి, కనీస అవసరాలు తీరేలా గౌరవప్రదమైన వేతనం అందాలి. చట్టాలు కేవలం కాగితాల మీద 'అక్షరాలు'గా కాకుండా, క్షేత్రస్థాయిలో కార్మికుడికి అండగా నిలిచే 'ఆయుధాలు'గా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉండే ఆరోగ్య, జీవిత భీమా సౌకర్యాలు అందాలి. సమాజం తమను కేవలం 'కూలీలు'గా కాకుండా, దేశ ప్రగతి చక్రాలను కదిలించే 'నిర్మాతలు'గా గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేటిలోగా ట్యాబ్ ఎంట్రీలు పూర్తి కావాల్సిందే

## అధికారులకు కలెక్టర్ అల్టిమేటం
## రైతులకు చెల్లింపుల్లో జాప్యం వద్దు
## ధాన్య సేకరణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

అక్షరకలం నల్గొండ

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తక్షణమే ట్యాబ్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం రాత్రి ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో రైస్ మిల్లర్లు, రబీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి సంస్థల అధికారులు, పౌరసరఫరాల అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 571 కోట్ల రూపాయల విలువ చేసే రెండు లక్షల 39వేల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని అప్లోడ్ చేసినట్లయితే రైతులకు చెల్లింపులు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ బాధ్యత సెంటర్ ఇంచార్జిలు,మిల్లర్లపై ఉందని తెలిపారు. మిల్లర్ల నుండి ఆక్నాలెడ్జ్మెంట్ వచ్చినచోట ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధాన్యాన్ని కామన్ వెరైటీ, ఏ గ్రేడ్ వెరైటీ నిర్ధారించి ధృవీకరించాలన్నారు. కొన్నిచోట్ల సెంటర్ నిర్వాహకులు మిల్లర్లు అక్నాలజీమెంట్ ఇచ్చిన తెచ్చుకోకపోవడం, తెచ్చుకున్న చోట ఓపిఎంఎస్ చేయకపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ట్రక్ షీట్ జనరేషన్ పెంచాల్సిన అవసరం ఉందని, రైతుకు తక్షణమే ధాన్యం డబ్బులు చెల్లించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మే 1 లోగా జిల్లాలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలన్నారు. మిల్లర్లు లారీలను అనవసరంగా మిల్లులు వద్ద ఉంచుకోకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని, లేనట్లయితే సమస్యలు పెరిగిపోతాయని తెలిపారు.ఈ విషయంలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డిఎం నాగేశ్వరరావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి,, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఐకెపి ఏపీఎంలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రం ఇన్చార్జిలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి లతో కలిసి హాజరై, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను విస్తరించాలని తెలిపారు. పెట్రోల్ బంకులు, డెయిరీలు, సోలార్ పవర్ ప్లాంట్లు, స్టిచింగ్, ప్లంబింగ్ వంటి రంగాల్లో మహిళలు ముందుకు రావాలని తెలిపారు. మహిళల సామర్థ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, సహాయక సంఘాల మహిళలు ఇందులో పాల్గొని సర్టిఫికెట్ పొందిన అనంతరం వారి నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి సహాయక సంఘాలు తమ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా శక్తి భవన్‌ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని, ప్యాడీ కమిషన్‌లో సుమారు 65 శాతం స్వయం సహాయక సంఘాలకు చేరిందని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి, వచ్చే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాల ఎంపికలో స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో ఉందని, జిల్లా సమాఖ్య సభ్యులు ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. మెషిన్, సెంట్రింగ్, సిమెంట్ ఇటుక యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూనిట్ల స్థాపనకు ఇందిరా మహిళా శక్తి పథకం, పిఎంఎఫ్ఎంఈ ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి
## జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్



రాయికల్ ఏప్రిల్ 30 (అక్షర కలం) గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో ఖండిత కంధకాల పనులు, గ్రామ వన నర్సరీ, గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనులు చేసి ప్రభుత్వం ఇస్తున్న వేతనం పొందాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటల వరకు పనుల్లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి,సర్పంచ్ భారతపు రాజేష్,ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, విజయ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచలం,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# గృహ హింస, లింగ సమానత్వం, బాల్య వివాహాలపై అవగాహన-

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(=ాజు× ) వరంగల్ క్రాస్ రోడ్ ఖమ్మం, మరియు సహాయక సంఘ సభ్యులకు అంగన్వాడీ టీచర్లకు గృహినులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్ఐ జ్యోతి మాట్లాడుతూ... గృహ హింస కేవలం శారీరకంగా కొట్టడం మాత్రమే కాదు... మానసిక హింస, మౌనంగా ఉంచడం కూడా భాగమే. ఇది మన సమాజంలో ఇంకా కప్పి ఉంచబడిన గాయం."ప్రభుత్వం చట్టాలు తీసుకురావడం, మహిళా హెల్ప్‌లైన్‌లు 100, 181, సఖి , భరోసాఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానవ అక్రమ రవాణా అనేది గృహహింస వల్ల కూడా జరుగుతుందని అన్నారు. నిజమైన మార్పు ఇంటి నుంచే ప్రారంభమవుతుంది. మాటల్లో గౌరవం, చర్యల్లో సహనం, మనసులో సమానత్వం ఉన్నప్పుడు




గృహ హింసకు ఆస్కారం లేకుండా పోతుందని తెలిపారు. బాల్య వివాహాలు సాధారణంగా జరిగే సంస్కృతి. కానీ ఇప్పుడు చట్టం స్పష్టంగా చెబుతోంది --- 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం నేరం. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తుంటే వెంటనే బాలల కోసం నిరంతరం పనిచేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు.ఈ కార్యక్రమాలలో ఏ హెచ్ టి యు -భాస్కర్, కానిస్టేబుల్స్ రుక్మిణి , సుధారాణి, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పాల్గొన్నార.

# నా ప్రయత్నం.. నా తాపత్రయం మీ పిల్లలకు మంచి విద్యా.. మంచి ఉత్తీర్ణత కోసమే

### నియోజకవర్గంలో గత సంవత్సరం కంటె ఈ సారి మెరుగైన ఫలితాలు సాదించాం

### 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులతో ఉపాధ్యాయులతో కాన్ఫరెన్స్ లో మాట్లాడి

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 30:**

గత సంవత్సరం కంటె ఈ సారి మెరుగైన ఫలితాలు సాధించమని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులతో విద్యార్థుల తో ఉపాధ్యాయులతో మాజీ కాన్ఫరెన్స్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు మీ పిల్లలు బాగా చదవి ఉన్నతంగా ఎదగాలన్నదే నా తాపత్రయం. నా ప్రయత్నం అని అన్నారు.. అందుకు 10 వ తరగతి లో మంచి ఫలితాలు



సాధించేల నేను మీకు ఉత్తరం వ్రాసిన, స్పెషల్ క్లాస్ లో స్నాక్స్ ఏర్పాటు చేసిన బుక్స్ పంపించిన గుర్తు చేసారు. వ్యవసాయ పనులకు ఫంక్షన్ లకు దూరం పెట్టాలని, టివి ఫోన్ లకు వాడనివ్వొద్దని నా వంతు ప్రయత్నం చేసానన్నారు.గత సంవత్సరం కంటె ఈ సారి మెరుగైన ఫలితాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.మొత్తం 2874 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 2791మంది ఫాస్ అయ్యారు.తక్కువ మంది వెనక పడ్డారు.మంచి ఉత్తీర్ణత సాధించిన మీ పిల్లల్ని మంచిగా చదివించండని సూచించారు. సిద్దిపేట లోనే అన్ని విద్యాలయాలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.బిసి, ఎస్సి, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాల లు మోడల్ స్కూల్స్ కూడా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.అందరు కుడా అప్లై చేసుకోవాలని చెప్పారు.ప్రభుత్వ పాఠశాల లలో పేద విద్యార్థులే చదువు తరాని వారి కోసమే విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు.ఇదే పట్టుదలతో చదవలని . మీ తల్లీ తండ్రుల ఆశయాలను నేర వేర్చండన్నారు. మంచి భవిష్యత్ కు మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలని అందుకు నా సంపూర్ణ సహకారం ఉంటుంది. మీ బిడ్డ డాక్టర్ చదువు కోవాల ఇంజనీర్ కావాలా.. ఐ ఏ ఎస్,×జూం కావాలి అనేది ఇప్పటి నుండే లక్ష్యం ఎంచుకోవాలని చెప్పారు.పట్టుదలతో చదివి ముందుకు సాగాలని కోరుకుంటున్నన్నారు.మంచి ఫలితాలు సాధించేలవిద్యార్థులను ఉజ్వల భవిష్యత్ కు తీర్చిదిద్దెల కృషి చేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ప్రత్యేక తరగతులతో విద్యార్థుల కు మంచి బోధన చెప్పి మూడు నెలల పాటు ఎంతో కష్ట పడ్డారు. స్పెషల్ క్లాస్ లో మీ కృషి మరువ లేనిదన్నారు. చిన్నకోడూరు మండలం 100% ఫలితాలు వచ్చాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపారు.నంగునూర్ మండలం 99. 54%, నారాయణ రావు పేట 99%, రూరల్ 98%, అర్బన్ 94% సాదించింది. త్వరలో నే అభినందన కార్యక్రమం పెట్టుకుందాం.బెస్ట్ 30, 50 మంది విద్యార్థుల కు ఐప్యాడ్ గిఫ్ట్ అందజేస్తానని అదేవిదంగా 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ప్రోత్సాహం సన్మాన కార్యక్రమం చేసుకుందామని చెప్పారు. ఇంటర్ లో కూడా మంచిగా చదివుకోవాలని, మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న నిత్యం నా క్యాంప్ కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య మహాసభ నేతలు.

### ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ను జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు నాయకత్వంలో కలెక్టరేట్‌కు చేరుకున్న సభ్యులు, కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం అందిస్తున్న సహకారంపై కలెక్టర్‌తో చర్చించారు. ఈ భేటీలో కలెక్టర్ దివాకర టి.ఎస్. సానుకూలంగా స్పందిస్తూ, సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. సంఘ సభ్యులకు ఎలాంటి న్యాయపరమైన సమస్యలు వచ్చినా లేదా ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అవసరమైనా తన వంతుగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి చట్టపరంగా సాధ్యమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి, పాల్వాయి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జవ్వాజి వీరాంజనేయులు పాల్గొన్నారు. వీరితో పాటు స్టేట్ కౌన్సిల్ సభ్యులు, చింతకాని మండల అధ్యక్షులు నాగుబండి వెంకటనారాయణ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, మధిర మండల సెక్రెటరీ కాజా చక్రధర్, జిల్లా సభ్యులు ధనుంజయరావు, రామకృష్ణ, చెడే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొని కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతనంగా ఎన్నుకున్న కమిటీలకు అనుమతి ఇవ్వాలి. కె.రంగారెడ్డి,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాద్రికొత్తగూడెంజిల్లాచర్లమండలం చీమలపాడు అర్ కొత్తగూడెం ఇసుక సొసైటీకమిటీలుసమయంముగ్గేయడంతో మహాజనసభల ద్వారా నూతన కమిటీ ఎన్నిక ఉన్నప్పుడు ఎన్ని కే అధికారుల సమక్షంలో జరిగినప్పటికీ ఉన్నత అధికారులు ఈ రాంపులవిషయంలోకాలయాపన చేస్తూసొసైటీసభ్యులమధ ్యగొడవలకు కారణమయ్యారని ఆయన విమర్శించారు.ఈ కాలయాపన ఆధారం చేసుకుని పాత కంపెనీ వారు కోర్టుని తప్పు దోవ పట్టించి ఇసుక ఆన్లైన్ పెట్టే కోర్టు ద్వారా ఆర్డర్ నితెచ్చుకున్నారనిఆయనఅన్నారు.ఇదిఇసుకనిబంధనలకుపిశాచటానికి విరుద్ధమైన విషం అనిఆరోపించారు. వాస్తవానికి ఈ సమస్య అధికారులు సకాలంలోస్పందించిఉంటేఇంతకాలం ఆగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధితఅధికారులుఅక్రమార్కులతో జోడి కాకుండా వారిబాధ్యతలను వారునెరవేస్తూసమస్యనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడలఆతర్వాతజరిగేపరిణామాలకుఅధికారులేబాధ్యతవహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఇప్పటికే ఆరు కొత్తగూడెం లాంటి ఇసుక సొసైటీలో ఇరు వర్గాలు కొట్టుకొని చేతులు పగలగొట్టుకొని ఉన్నారని ఆయన గుర్తు చేశారు.ఇలాంటి పరిణామాలు ఎక్కడ జరగకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాద్రి,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు జాటోత్ కృష్ణ,కల్లూరు



కిషోర్,వెంకటేశ్వర్లు,సాయన్న, మునిగేలా.శివ ప్రశాంత్,చర్ల మండలం పార్టీ మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య,శ్రీ సిరాజు,సొసైటీ అధ్యక్షురాలు ఇర్పా.సామ్రాజ్యం,ఆర కొత్తగూడెం సొసైటీ అధ్యక్షురాలు అశ్విని,సుజాత,నాగమణి, నాగలక్ష్మి,స్వప్న,పార్వతి, శాంతకుమారి,సరిత,సత్యవతి, చిట్టెమ్మ,సమ్మక్క,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన విజయవంతానికి భారీగా తరలిరండి



**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో మే మూడో వ తారీకు న ఆదివారంసాయంత్రంనాలుగుగంటలకుజరగనున్న"హిందూసమ్మేళనం" కార్యక్ర మాన్ని జయప్రదంచేయడానికి భద్రాచలం,సారపాక (సాకేతపురి), దుమ్ముగూడెం పరిసర ప్రాంతప్రజలు ప్రాంతాల నుండిహిందూబంధువులు అశేషసంఖ్యలోపాల్గొనా లనినిర్వాహక ులుపిలుపునిచ్చారు.ఈనేపథ్యంలో నేడుభద్రాచలంపట్టణంలోనితెలంగాణ టూరిజం హోటల్‌లోనిర్వహించిన మీడియాసమావేశంఉత్సాహభరితంగా జరిగింది.ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల.దుర్గాప్రసాద్, మాట్లాడుతూ,గడప లోపల కులం గడపదాటితేమనమంతాహిందువులం. అనే నినాదంతోఈసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి,ఐక్యంగా నిలబడే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోఈసమ్మేళ నంచారిత్రాత్మకంగానిల వాలనిఆకాంక్షించారు.అలానేశ్రీశివన ాగస్వామి,మాట్లాడుతూ,హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం,ధార్మిక మరియు సాంస్కృతిక విలువలను రక్షించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని వివరించారు.భిన్నత్వాలు ఉన్నా మనమంతా ఒకటే అన్న భావనతో ప్రతిఒక్కరూస్వచ్ఛందంగాముందుకు వచ్చిఈమహాకార్యక్రమాన్నివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం భద్రాచలం నగర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్రహ్మణ్యం,కోశాధికారి నాగభూషణ శాస్త్రి,కుంజా.సంతోష్, గోపి కిషోర్,ఎ.శ్రీనివాస రెడ్డి,సిద్ధార్థ, సంజయ్,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి .. ఐటిడిఏ,పిఓ,బి.రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

పిహెచ్సి పరిధిలోని గ్రామాలలోని గిరిజనులకువైద్యంపరంగ ాఎటువంటిఇబ్బందులుకలగకుండాసూపర్వైజర్లు వారి విధులను సక్రమంగా నిర్వహించి గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు దుమ్ముగూడెం మండలంలో ఆయన క్షేత్రస్థాయిలోపర్యటించిములకపాడు పీహెచ్సీ.ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం.యంగ్ ఇండియా పాఠశాలను ఆయన పరిశీలించారు. ముందుగా ములకపాడు పీహెచ్‌ఎని సందర్శించి పి హెచ్ సి కి వచ్చే రోగులపట్లప్రత్యేకజాగ్రత్తలుతీసుకోవాలని,ఎండలుముదురుతున్నందున గ్రామాలలోని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున పి హెచ్ సి లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యంగా ఓఆర్ఎస్ పాకెట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పీహెచ్సీలలో నార్మల్ డెలివరీలు ఇంప్రూవ్మెంట్ అయ్యే విధంగా చూడాలని,గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డెలివరీ కోసం వచ్చే మహిళలకు సంబంధించిన పూర్తివివరాలురికార్డులోపొందుపరచాలని అన్నారు.సూపర్వైజర్ల మానిటరింగ్ సక్రమంగా ఉండాలని, వివిధ వ్యాధులతో పి హెచ్ సి కి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి సరిపడా మందులు అందజేయాలని అన్నారు.అనంతరం పీహెచ్ సి లోని వార్డులు,ల్యాబ్ లు,స్టోర్ రూమ్ లు పరిశీలించిచికిత్సపొందుతున్నరోగులతోమాట్లాడిపీహెచ్సీలోఅందుతున్న సౌకర్యాలగురి ంచిఅడిగితెలుసుకున్నారు.అనంతరం రెండు కోట్ల ఇరవై మూడులక్షలరూపాయలతోనిర్మాణం పూర్తయిన ఇండోర్ స్టేడియంమరియు రెండువందలకోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా పాఠశాలలను ఆయన పరిశీలించి చుట్టూ ట్రావెలింగ్ సక్రమంగా చేయించాలని అలాగే వచ్చేనెలలోప్రారంభమవుతున్నందున ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలనిసంబంధితఅధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు,స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి,దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్,ఎంపీడీవో వివేక్ రామ్,డి ఇ.హరీష్,హౌసింగ్ ఏఈ నితిన్,అగ్రికల్చర్ ఏవో నవీన్ కుమార్,డిప్యూటీ పిఎమ్ఓ పాయం శ్రీనివాస్ రావు,ఆర్ ఐ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి:

**పోలీసు, రెవెన్యూ అధికారులు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

నారాయణపేట: ప్రతి నెల చివరి తేదీన "పౌర హక్కుల దినోత్సవం" (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతున్నదని పోలీసు మరియు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గతంలో ఉన్న కుల వివక్షత ప్రస్తుతం కొంత తగ్గినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కనిపిస్తున్న అసమానతలు, అంటరానితనం పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ కోసం పోలీసు శాఖ రెవెన్యూ శాఖతో సమన్వయంగా ఈ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి చట్టాల అమలు విధానం, హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన కల్పించడం ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, దళితుల భూవివాదాలు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కులం పేరుతో ఎవరినైనా దూషించడం, వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొల్పేందుకు కుల, మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ -- డ్రైవర్‌కు జైలు శిక్ష





**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 , అక్షర కలం :**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురిని గుర్తించారు. వారిని గురువారం సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఆర్. శశిధర్ ఎదుట హాజరుపరిచారు. వీరిలో నలుగురు ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించగా, అధిక మోతాదులో మద్యం సేవించి డీసీఎం వాహనం నడిపిన డ్రైవర్‌కు న్యాయమూర్తి 7 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా భారీ వాహన డ్రైవర్లు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్**

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 30:**

సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని నిరుపేద మధ్యతరగతి వారు ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. ఈరోజు కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన ఎండి సనా 36000, బుచ్చి గారి మల్లయ్య 24000, గడ్డమీది నరసింహులు 33000, గురుకు రాములు 5000, జేసెట్టి రేణుక 10,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు దుద్దెడ గ్రామంలో బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి వారు అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో డబ్బులు ఖర్చులు పెట్టి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురైన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందే సరైన అవకాశం కలదని అన్నారు. చికిత్స కు ముందు అయితే ఎల్ఓసి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నిమ్స్ హాస్పిటల్ కి మాత్రమే అవకాశం ఉన్నదని, చికిత్స తర్వాత అయితే ఏ ఆసుపత్రి అయినా బిల్లులు క్లైమ్ చేయించి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, నాయకులు జక్కుల శ్రీశైలం, మెరుగు శివకుమార్, కెమ్మసారం సంతోష్, చిక్కుడు సాయికిరణ్, జేశెట్టి బాబు, గాదగోని నాగరాజు, ఎండి అస్లాం, గుర్రాల రాజు, గుర్రాల కనకయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం తగదు

**స్థలం కేటాయింపు పై జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి.**

**మే 15 లోపూ కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయింపు చెయ్యాలి.**

**లేని పక్షంలో మే 15 జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తాం**

**బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి**

**జగిత్యాల ఏప్రిల్ 30 (అక్షర కలం)**

విద్యార్థుల భవిష్యత్ తో నాయకులు చెలగాటం ఆడడం సరికాదని, తక్షణమే కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం లో శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ, కేంద్రియ విద్యాలయాలను మంజూరు చేసిందన్నారు. కోరుట్ల లో ఏర్పాటూ చేసిన నవోదయ విద్యాలయం ఏర్పడి, ఏడాది కాలం పూర్తయ్యిందని గుర్తు చేశారు. కానీ జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో వాలంతరి లో స్థలం 10 ఎకరాలు కేటాయించడం ఎందుకు ఇబ్బంది అవుతుందో స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్నాడో తెలియని నాయకులు,



అభివృద్ధి కోసం పార్టీ మారిన నాయకులు, అభివృద్ధికి చిహ్నంగా నిలిచే కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయించడంలో ఎందుకు తాత్సరం చేస్తున్నారని శ్రావణి ప్రశ్నించారు. నిజామాబాద్ లోని కలికోట లో ఎప్పుడో స్థలం కేటాయింపు జరిగిందని, వనపర్తి లో స్థలం కేటాయింపు జరిగిన జగిత్యాలలో ఎందుకు స్థల కేటాయింపునకు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం, మంత్రులను కలిసి అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే, ఫోటోలు, ప్రెస్ మీట్ లు పెట్టి ప్రచారం చేసుకోవడం మానుకోవాలని, పనిచేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని శ్రావణి హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్ తో స్థానిక ఎమ్మెల్యే ఆడుకుంటున్నారని, స్వార్థం, స్వలాభం కోసం ఎమ్మెల్యే ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయంలో జిల్లా మంత్రి జోక్యం చేసుకోకపోవడం విచారకరం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడికి మంత్రి తలోగ్గారా? లేదా మంత్రి జగిత్యాల విషయంలో జోక్యం చేసుకోవడం లేదా అనే విషయం పై స్పష్టత ఇవ్వాలన్నారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయంలో నిర్లక్ష్యం పై జిల్లా మంత్రి తక్షణమే స్పందించాలన్నారు. జిల్లా అభివృద్ధి గురించి గాని, జిల్లా ప్రజల గురించి గానీ, జిల్లా విద్యార్థుల భవిష్యత్ పై మంత్రికి కనీసం బాధ్యత లేదా అని శ్రావణి ప్రశ్నించారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయం పై నాయకుల చిత్తశుద్ధి లోపమా? లేదా లోపాయికారి ఒప్పందమా అనేది అనుమానం కలుగుతుందన్నారు. కేంద్రియ విద్యాలయానికి స్థలం కేటాయింపు చేయాలనీ, ఏ పార్టీలో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యేని, జిల్లా మంత్రిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని, మే 15 లోపు స్థలం కేటాయింపు జరగకపోతే, మే 15 న జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డివో కార్యాలయం ఎదుట కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని నిరాహార దీక్షకు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ హాజరువుతారన్నారు తెలిపారు విద్యార్థుల భవిష్యత్ కు భారతీయ జనతా పార్టీ ఎంత దూరం అయినా వెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరిబాబు, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, వివిధ హోదాల బాధ్యులు పాత రమేష్, మ్యాదరి అశోక్, కౌన్సిలర్ లు వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, గట్టుపెల్లి జ్ఞనేశ్వర్, పవన్ సింగ్, బద్దెల గంగరాజాం, కొంద్రా రవితేజ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడిగాపులు.. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో రేవంత్ రెడ్డి డైలాగులు

**సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు**

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 30:**

సిద్దిపేట నియోజకవర్గం నారాయణరావుపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. 15-20 రోజులుగా వడ్లు కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా రైతులు హరీశ్ రావు దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు విన్న అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మంత్రి హరీశ్ రావు రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రికి పట్టింపు లేదు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు అవగాహన లేదు. ఏ జిల్లాలో ఏ ఒక్క మంత్రీ కొనుగోలు కేంద్రాల వైపు, రైతుల కల్లాల వైపు చూడటం లేదు. 44, 45 డిగ్రీల ఎండలో రైతులు 15-20 రోజులుగా పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వానికి కనికరం లేదు. రైతుబంధు కేవలం



రెండెకరాలకే ఇచ్చి మిగతాది ఎగ్గొట్టారు. కరెంటు సరిగా రావడం లేదు, పంటల బీమా లేదు, ఆరుగాలం కష్టపడి పండిస్తే వడ్లు కొనే దిక్కు లేదు. రేవంత్ రెడ్డి తాను రైతు బిడ్డనంటూ దేవుని మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేయకుండా ప్రజల్ని మోసం చేశాడు. నువ్వు రైతు బిడ్డవి కాదు.. దొంగ రైతు బిడ్డవి, రైతు ద్రోహివి. రైతుల ఉసురు పోసుకుంటున్నావు. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతుంటే, ఇప్పటిదాకా ఆరేడు లక్షల టన్నులు అంటే.. పది పైసల వడ్లు కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. వాతావరణం దెబ్బకు రైతులు ఆగమాగం అవుతున్నారు. సాయంత్రం అయితే కుప్పపోసి, పొద్దుగాల ఆరబెట్టుకుని రెండుసార్లు జల్లెడ పట్టినా.. అధికారులు రిజెక్ట్ చేస్తున్నారు. ఒక్కో సెంటర్ కు ఐదారు జాలీలు కావాలి, కానీ ఇచ్చింది ఒక్కటే. అది కూడా సరిగ్గా పనిచేయట్లేదు. తాలు ఉండొద్దని రైతులను వేధిస్తున్నారు. జీపీఎస్, ఆన్లైన్ పేరిట రైతులను చిత్రహింసలు పెడుతున్నారు. ఊళ్లోనే రైస్ మిల్లు ఉంటే 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిల్లులకు ధాన్యం పంపాలని ఆన్లైన్ లో ఇస్తున్నారు. దీని వల్ల రైతులకు రవాణా ఖర్చులు, డీజిల్ దండగ, సమయం వృథా అవుతున్నాయి. నల్గొండ లాంటి జిల్లాల్లో తాలు పేరిట 4-5 కిలోల తరుగు పెడుతున్నారు. సెంటర్లలో తరుగు, అక్కడినుంచి మిల్లుకు పోతే అక్కడ తరుగు. తరుగు పెడితే తోలు తీస్తానన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఎవరి తోలు తీస్తాడో చెప్పాలి. పోయిన యాసంగిలో 1600 కోట్ల బోనస్ ఎగబెట్టారు. నీ బోనస్ బోగస్ అయిపోయింది. ఈ యాసంగికి బోనస్ ఇస్తారో లేదో ఇంతవరకు చెప్పడం లేదు. ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో కూర్చుని డైలాగులు కొట్టడం కాదు.. నల్గొండకో, కరీంనగర్ కో, సిద్దిపేటకో రా. ఏదైనా కల్లంలోకి వచ్చి రైతులు పడుతున్న గోస చూడు. నా సర్పంచులు పిలిస్తే నారాయణరావుపేటలో వడ్ల కుప్పల దగ్గర నిలబడి రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తున్నాను. సన్ ఫ్లవర్, శనగల కొనుగోళ్లు కూడా ఆగిపోయాయి. చిన్నకోడూరు, సిద్దిపేట మార్కెట్లలో సన్ ఫ్లవర్ రైతులు 20 రోజుల నుంచి కుప్పల దగ్గరే పడుకుంటున్నారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 7,721 మెట్రిక్ టన్నుల శనగలు పండితే, కేవలం 4 వేలు కొని 20 రోజుల నుంచి కొనుగోళ్లు బంద్ పెట్టారు. 4 లక్షల ఎకరాల్లో జొన్నలు పండితే, కనీస మద్దతు ధర రూ. 3,371 ఇవ్వకుండా గాలికి వదిలేశారు. దీంతో రైతులు రూ. 2500 కే ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. అసలు జొన్నల కొనుగోలు కేంద్రాలే స్టార్ట్ చేయలేదు. 13 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండితే ఎకరానికి 26 క్వింటాళ్లే కొంటామనే కొత్త నిబంధనలు పెట్టారు. కాళేశ్వరం నీళ్లతో ఎకరాకు 40-45 క్వింటాళ్లు పండుతుంటే, మిగతావి రైతులు ఎక్కడ అమ్ముకోవాలి? మద్దతు ధర రూ.2400 ఉంటే రూ.1600, 1700 కే అమ్ముకుంటున్నారు.

# ప్రతి గింజను కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ అనవసర రాద్ధంతం చేస్తున్నది**

**రైతులను తప్పుదోవ పట్టించి కావాలని రోడ్డెక్కుతున్నారు**

**10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను విస్మరించిన కెసిఆర్**

**రైతులు నిరసన తెలిపితే సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ కెసీఆర్ కే చెల్లింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ పార్టీ రైతులను అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తుంది**

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**అక్షర కలం సిద్ధిపేట ఏప్రిల్ 30:**

రైతులు పండించిన పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కొనుగోలు చేస్తున్నారు. అని రైతులు ఎవరు కూడా ఆందోళనపడవద్దు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను చేయట్లేదు అని బీఆర్ఎస్ అనవసర రాద్ధంతం చేస్తున్నది అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి చోట ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు అని బీఆర్ఎస్ రైతులను తప్పుదోవ పట్టించి కావాలని రోడ్డెక్కుతున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను కెసిఆర్ విస్మరించారు అని బిఆరెస్ ప్రభుత్వంలో రైతులు నిరసన తెలిపితే సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ కెసీఆర్ కే చెల్లింది అని అన్నారు. నిరసన తెలిపిన రైతులను పట్టపగలు వారు ఏదో నేరం చేసినట్లు సంకెళ్లు వేసి తీసుకెళ్లిన విషయాన్ని రైతులు ఎవరు కూడా మరిచిపోలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నరు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులను అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తున్నది అని ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షలు రూపాయలు రుణమాఫీ చేసి చూపించడం అని అన్నారు. రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే హరీష్ రావు కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరును రైతులు గమనిస్తున్నారు. అని బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి రైతులు ప్రజలు మోసపోవద్దు అని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చెస్తున్నరు అని అన్నారు. మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజలు అందరు ఆశీర్వదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలోగ్యాదరి మధు, గయాజుద్దీన్,అర్షద్ హుస్సేన్, విజయ డానియల్,నజ్జు బాబా తదితరులు పాల్గొన్నారు.



# కరువును నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే మేడిగడ్డ పై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలి -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



**జగిత్యాల ఏప్రిల్ 30 (అక్షర కలం)**

కరువును నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే మేడిగడ్డ పై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్‌రెడ్డి డిమాండు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మటి హెట్టి వద్ద నీటి లభ్యత లేకనే గత సీఎం కేసీఆర్ కాళేశ్వరం వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని... రెండు పిల్లర్లు కుంగితే మరమ్మతు చేపట్టకుండా కేసీఆర్‌ను దోషిగా చూపారని జీవన్‌రెడ్డి మండిపడ్డారు...ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ల లో మేడిగడ్డ మరమ్మతుకు చర్యలు చేపట్టలేదని..ఇప్పటి వరకు కనీసం మట్టీ పరీక్షా కూడా చేపట్టలేదన్నారు. ప్రభుత్వం తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం.. కాలువల రీ డిజైన్ కేవలం 10 వేల కోట్లతో చేపట్టే అవకాశం ఉందన్నారు....రెండున్నరేళ్ల ప్రభుత్వ వైఫల్యం..తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యాన్ని ప్రజలు గమస్తున్నారన్నారని అన్నారు ...కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని గా మారిందని అన్నారు కేసీఆర్ ను దోషిగా నిలపాలని ఉద్దేశంతో మరమతు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని. రేవంత్ రెడ్డి కొత్త కుట్ర తెర పైకి తీసుకు వస్తున్నారని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఛైర్పర్సన్ దావా వసంత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, ఆయిల్నేని సాగర్ రావు గాజుల రాజేందర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**



మే 1వ తేదీన జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న వేడుకలకు కార్మికులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మే 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలోని మండలాలలో జరిగే వివిధ కార్యక్రమాలను ప్రజలు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును దృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో



నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో



గల సాయికుంట ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్



కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి



గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరై, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ), తహశీల్దార్‌తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బిపిఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్‌సి కాలనీలో పిఎం అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న



ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పిఎం అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30:**

జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం



జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ష్ట్రజూం://ంఎ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు



సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్యచరణ రూపొందించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ పరిశీలించిన.... - మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్.....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 30(అక్షర కలం):-**

బాలల సంరక్షణ పై మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా కేంద్రంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా అమలు బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ పరిశీలించిన మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ పై జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమవారం సమర్థవంతంగా అమలు చేయడంపై అభినందనీయం అని కొనియాడారు. బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ ను పిల్లలకు ప్రతిరోజు సందర్శించే విధంగా చూడాలనిపిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు .ఓ హేమ భార్గవి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు......

- మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం.....
- నర్సాపూర్ పరిధిలో సఖి సెంటర్. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ....
- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి.....
- వల్లేటి ప్రేమ్ చంద్.....






**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 30(అక్షర కలం):-**

సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందనీ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు. గురువారం నర్సాపూర్ పరిధిలో నిర్వహిస్తున్న సఖి - కేంద్రము. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ నుమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖి చేస్తూ క్లిస్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్‌టీజింగ్‌పై షీ--టీమ్స్ ఉక్కుపాదం...

- ఏప్రిల్ నెలలో 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ--పెట్టి కేసులు....
- 56 మందికి కౌన్సెలింగ్ 40 అవగాహన కార్యక్రమాలు...
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 30(అక్షర కలం):-**

జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం షీ--టీమ్స్ కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ--పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూప్రాన్ సబ్‌డివిజన్‌లో 16 మంది, మెదక్ సబ్‌డివిజన్‌లో 40 మంది మొత్తం 56 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మహిళలను గౌరవించాలని, చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బస్‌స్టాప్‌లు, రద్దీ ప్రాంతాల్లో షీ--టీమ్స్ ఆధ్వర్యంలో 40 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్యవివాహాల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా మహిళలను వేధించినా, అవహేళనగామాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్--100 లేదా షీ--టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండకముందే బాలికల వివాహాలు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పనిచేస్తోందని, మానవ అక్రమ రవాణా, ఆర్గనైజ్డ్ నేరాలపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్షం చేస్తున్న ప్రభుత్వ అధికారులు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

నారాయణపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ అడిగిన సమాచారాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించకుండా, అవినీతిని నిర్మూలించకుండా పోయిందని అని అన్నారు. అలాగే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం బోర్డు లు నిర్వహించి,అందులో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పీలేట్ అధికారి వారి యొక్క పేర్లు, మొబైల్ నెంబర్లతో సహా రాసి, సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు నిర్వహించాలి కానీ అధికారులు నిర్వహించడం లేదు అని మాట్లాడారు. ఈ సమావేశంలో కొడంగల్ అసెంబ్లీ ఇంచార్జీ అనంతయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు రమేష్ ,జిల్లా కార్యదర్శి మురళి, మండల కార్యదర్శి సంజయ్య గౌడ్ పాల్గొన్నారు.



# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన.

**డాకూర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు.**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తున్నాం**

**ఆందోల్ ను హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నాం.**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**

**హైదరాబాద్ : ఏప్రిల్ 30, ( అక్షర కలం న్యూస్ ):**

ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలో ధర్మశాస్త్ర ఫౌండేషన్ - సహార హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధ , బీజణ చికిత్స లను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాకూర్ గ్రామానికి చెందిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వెన్ను, కీళ్ల నొప్పుల కోసం డాక్టరు సూచనలు లేకుండా విరివిగా పెయిన్ కిల్లర్ మందు గోళీలు వాడటం వల్ల మూత్రపిండాలలో సమస్యలు వస్తాయని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సూచనలు, మందుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందు గోలిలు వాడొద్దని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య చికిత్సల కోసం దగ్గర్లో ఉన్న జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డి లోని జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామన్నారు ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో క్యాన్సర్ నివారణ కోసం సహారా ఆస్పత్రిలో గ్రామానికి చెందిన సాహసం రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డా . ముప్పారం ప్రకాశం ను పరామర్శించడం జరిగిందన్నారు. సామాజిక కార్యకర్త ముప్పారం ప్రకాశం క్యాన్సర్ చికిత్సకు సహారా ఆసుపత్రిలోని వైద్యులు సరైన చికిత్సను అందించడంతో ప్రకాశం త్వరగా కోలుకున్నారన్నారు. డా. ముప్పారపు ప్రకాశం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ అని తెలిసిన వెంటనే ప్రకాశానికి విలువైన క్యాన్సర్ నివారణకు అవసరమైన మందులను ఉచితంగా అందించి అండగా నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. సహారా ఆసుపత్రి వారు డాకూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్య స్థితిగతులను స్క్రీనింగ్ చేయడాన్ని మంత్రి స్వాగతించారు. ఆశ వర్కర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు లో పాల్గొన్న సహారా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎంహెచ్ఓ వసంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.





# మే 1వ తేదీన మహబూబ్ నగర్‌లో జాబ్ మేళా

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో నారాయణపేట, జిల్లా యువతతో పాటు మహబూబ్నగర్, గద్వాల నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన మరియు క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు. అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# పోక్సో చట్టం, బాల్య వివాహాలు, లింగ సమానత్వంపై భరోసా టీమ్ అవగాహన కార్యక్రమం




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

నారాయణపేట జిల్లా ఉట్కూర్ గ్రామం మరియు తీప్రాస్పల్లి గ్రామంలోని బీసీ కాలనీ ప్రాంతంలో భరోసా టీమ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మహిళలు, బాలికలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరోసా టీమ్ సభ్యులు రాధిక, శారద మాట్లాడుతూ... చిన్నారులపై లైంగిక దాడులను నివారించేందుకు పోక్సో ( పి ఓ సి ఎస్ ఓ) చట్టం ఎంతో కీలకమని వివరించారు. చిన్నారులపై ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. లింగ వివక్షత, పితృస్వామ్యం (పాట్రాంచి), సెక్సిజం ( సెక్సిజం) వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తూ, మహిళలు మరియు పురుషులు సమాన హక్కులు కలిగి ఉన్నారని, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. చిన్నారులపై హింస, వేధింపులు (జష్ట్రఅశ్రీస-ూఎబంవ) జరిగితే వెంటనే స్పందించి బాధితులకు సహాయం చేయాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మహిళలు మరియు బాలికలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, గ్రామ మహిళలు, యువత మరియు ఇతరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను నిర్మూలించాలి: షీ టీం పోలీసులు




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

నారాయణపేట: ధన్వాడ టౌన్ మరియు కిష్టాపూర్, కొండాపూర్ గ్రామాల్లో షీ టీం పోలీసులలి ఆధ్వర్యంలో ప్రజలకు లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెనప్ప మాట్లాడుతూ... సమాజంలో మహిళలు మరియు పురుషులు సమాన హక్కులు కలిగి ఉన్నారని, లింగ వివక్షతను పూర్తిగా నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళలపై వివక్ష, వేధింపులు, అన్యాయాలు జరిగితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికల విద్యను ప్రోత్సహించడం, చిన్న వయస్సులో పెళ్లిళ్లను నివారించడం, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. కుటుంబం మరియు సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాలని, వారి హక్కులను కాపాడాలని సూచించారు. అలాగే, మహిళలు మరియు బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో నారాయణపేట జిల్లా షి టీమ్ పోలీసులు డయల్ 100, 112 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియా వేదికల్లో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు జ్యోతి, కవితతో పాటు గ్రామ మహిళలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ హై స్కూల్ విద్యార్థి అఫ్రోజు చిన్నచింతకుంట మండల టాపర్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,30)**

నారాయణపేట్ జిల్లా, చిన్నచింతకుంట, ఏప్రిల్ 30: తెలంగాణ బోర్డు 10వ తరగతి పరీక్షల ఫలితాలు విడుదలైన వెంటనే చిన్నచింతకుంట మండల టాపర్‌గా గౌతమ్ మోడల్ హై స్కూల్ విద్యార్థి అఫ్రోజు నిలిచాడు. మొత్తం 600 మార్కులకు 565 మార్కులు సాధించిన ఈ యువ విద్యార్థి స్కూల్‌కు, మండలానికి గర్వకారణమైంది. స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి అఫ్రోజును ప్రత్యేకంగా అభినందించి, పరివారాలతో కలిసి గౌరవపూర్వకంగా సత్కరించారు. "విద్యార్థుల నిస్వార్థపరత్వం, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఈ గొప్ప ఫలితాలు వచ్చాయి. మరిన్ని విద్యార్థులు ఇలాంటి ఎత్తులు చేరాలని ఆకాంక్షిస్తున్నాను" అని రాజేందర్ రెడ్డి చెప్పారు. మునుముందు మరింత గొప్పగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. స్కూల్‌లో మొత్తం 11 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. వీరిలో ముగ్గురు 550కి పైగా మార్కులతో ఉన్నారు. ఈ అద్భుత ఫలితాలకు సంబంధించి స్కూల్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అకాడమిక్ అడ్వైజర్ ముక్తార్ ప్రధాన అతిథిగా, ప్రిన్సిపల్ రాధిక , ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. గౌతమ్ మోడల్ హై స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా చిన్నచింతకుంట మండలంలో బాగా పేరు తెచ్చుకుంటోంది. ఈ ఫలితాలు స్కూల్ శ్రేష్ఠతకు మరో ఆధారం. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో టాపర్గా నిలుస్తూ వస్తున్నది. ఈ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, తదితరాంశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955